# ప్రతీ రైతుకు..
# అన్నదాత సుఖీభవ

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు,సొంగా రోషన్ కుమార్, చిర్రి బాలరాజు, జిల్లా కలెక్టర్ కె. వెట్రీసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకంలోలక్షా 60 వేల 968 లక్షల మంది రైతులకు 107.08 కోట్ల రూపాయలు అందించామని, అర్హత కలిగి, ఆధార్ నంబర్ పొరపాటుగా నమోదు, తదితర కారణాలతో అన్నదాతా సుఖీభవ పొందని రైతుల నుండి ఈనెల 20వ తేదీలోగా అభ్యంతరాలు స్వీకరణకు గడువు ఇచ్చామని, ఈ అంశంపై రైతులకు అవగాహన కలిగించి, అర్హత కలిగిన ఏ ఒక్కరైతును విస్మరించకుండా అర్హత కలిగిన ప్రతీ రైతుకి అన్నదాతా సుఖీభవ పథకాన్ని వర్తింపజేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ స్థాయిలోని వ్యవసాయ శాఖ సిబ్బంది వారి పరిధిలో అర్హత కలిగి అన్నదాత సుఖీభవ పథకం పొందని రైతుల వివరాలను తీసుకుని, వారిని ఆన్లైన్లో అభ్యంతరాలు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సరఫరా చేసి రైతులను మోసం చేసే ఏ ఒక్కరినీ వదలకుండా క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లాలో వృద్ధి రేటు పెంచేందుకు అవకాశం ఉన్న ఉద్యానవన పంటల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. రాష్ట్రప్రభుత్వం వ్యవసాయ, అనుబంధ రంగాలకు అందిస్తున్న ప్రోత్సాహం, సబ్సిడీలపై గ్రామస్థాయిలో అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో యూరియా, డిఏపి ఎరువులకు ఎక్కడా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయిల్ పామ్ గెలలు కోసే సమయంలో రైతు కూలీలు విద్యుద్ఘాతం తో మృత్యువాత పడుతున్నారని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకోవాలన్నారు. 2014-19 సంవత్సరాల సమయంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులలో పెండింగ్ లో ఉన్న బిల్లుల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కొత్తగా 8550 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, జిల్లాలో మొత్తం 6 లక్షల18 వేల864 రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తామన్నారు. జిల్లాలో 34 వేల838అంత్యోదయ అన్నయోజన కార్డులు మంజూరు చేశామని, పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు కూడా అందించామని, మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసించే పేద గిరిజనులకు అంత్యోదయ అన్నయోజన కార్డులు అందిస్తామన్నారు. జిల్లాలోని ప్రతీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. తదుపరి జిల్లా సమీక్షా సమావేశం నాటికి కనీసం 4 ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ సాగులో నానో ఎరువులు, సేంద్రియ ఎరువుల వినియోగం పెరిగేలా రైతులను ప్రోత్సహించా లన్నారు. మామిడి పంటకు ఎటువంటి చీడపీడలు సోకకుండా పూత దశకు ముందుగానే సమస్యను గుర్తించి, ఆ ప్రాంతంలోని రైతులకు మందులు అందించాలన్నారు. కల్తీ విత్తనాలు, ఎరువులతో రైతులు మోసపోకుండా సంబంధిత విత్తన,ఎరువుల కంపెనీలతో ప్రతీ రైతు అగ్రిమెంట్ చేయించుకునేలా వ్యవసాయాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా ఎటువంటి ఆస్థి, ప్రాణ నష్టాలు సంభవించకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని, జిల్లా యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో అప్రమత్తం చేశామన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వరద ప్రమాదం పూర్తిగా తొలగిపోయే వరకు పునరావాస కేంద్రాలలో వారికి భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నా మన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ 2014-19 సంవత్సరాల మధ్యకాలంలో ఏలూరు నియోజకవర్గంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు చెల్లింపులు చెయ్యాలని కోరారు. తల్లికి వందనం పథకంలో విద్యుత్ అధిక వినియోగం వంటి కొన్ని కారణాలతో అర్హులైన వారికి వర్తింపచేయలేదని, సదరు సమస్యలను పరిష్కరించి అర్హులైన ప్రతీ ఒక్కరికి తల్లికి వందనం వర్తింపచేయాలని కోరారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ రైతులకు ఎరువుల అందించడంలో కోపరేటివ్ సొసైటీలో ఆధారు కార్డు చూపించమని ఓటిపి కారణాలతో జాప్యం జరుగుతుందని, సమస్యని పరిష్కరించాలని కోరారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పనులకు రావలసిన పెండింగు బకాయిలు ఉన్నాయని, నిధులను విడుదల చేసి అప్లాండు ప్రాంత అభివృద్ధికి, ఉపాధి శ్రామికులకు ఉపాధికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కైకలూరు ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కొల్లేరు గ్రామాలలో అభయారణ్యం పేరుతో మౌలిక సదుపాయాలైన రోడ్లు, త్రాగునీరు సౌకర్యాల ఏర్పాటుకు అటవీ శాఖ వారు అడ్డుకుంటున్నారని, సమస్యను పరిష్కరించాలని కోరారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో నకిలీ విత్తనాలు బారిన పడిన రైతులు ఉన్నారని, వారికి న్యాయం చేయాలనీ కోరారు. సత్యసాయి త్రాగునీటి పథకం ద్వారా గిరిజన గ్రామాలలో త్రాగునీరు అందించాలని కోరారు. గిరిజన గ్రామాలలో విద్యా, వైద్య, రవాణా సౌకర్యాలు మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ నారాయణపురం బ్రిడ్జి నిర్మాణం పనులు వేగవంతం చేయాలనీ, ఇది రెండు జిల్లాల ప్రజలకు ఉపయోగపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వర రావు, నూజివీడు సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, ఆర్డీవో యం. అచ్యుత అంబరీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### తీరప్రాంత రైతుల కోసం..
## డీసీఎంఎస్ బ్రాంచి ఏర్పాటు



నరసాపురం, ఆగస్టు 18 ఆంధ్ర ప్రభ.

తీర ప్రాంత రైతులు అవసరాలను తీర్చడానికి నరసాపురం పీచుపాలెంలో జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీ సి ఎం ఎస్) బ్రాంచి ఏర్పాటు చేసిన చైర్మన్ చాగంటి మురళీ కృష్ణ (చిన్నా) కృషిని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన సేవలను అభినందించారు. నర్సాపురం లో ఏర్పాటు చేసిన బ్రాంచి ను నాయకర్ సోమవారం మాజీ మంత్రి, కాపు కార్పొరేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి సుబ్బారాయుడు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ రైతులకు అవసరం అయ్యే ఎరువులు, మేత లు బ్రాంచి ద్వారా సులభ తరంగా అందుతాయన్నారు. రైతులకు, పశుపోషకులకు అవసరమైన ఎరువులు, మేతలను ప్రభుత్వం అందించే సబ్సిడీ ధరలతో ఈ షాపు ద్వారా అందించబడు తుందన్నారు . ఇది నియోజకవర్గ ప్రజలకు ఎంతో మేలు చేయనుందని తెలిపారు. నరసాపురం ప్రజలకు ఈ అమూల్యమైన సేవను అందుబాటులోకి తీసుకువచ్చిడీ సి ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు చాగంటి మురళీ కృష్ణ (చి) హృదయపూర్వక అభినందనలు తెలిపారు.డీ సి ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు చాగంటి మురళీ కృష్ణ (చి) మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం తో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అప్పగించిన బాధ్యత ను సమర్ధవంతంగా నిర్వహించి సేవలను విస్తృతం చేస్తానని తెలిపారు. రైతుకు మేలు జరిగే కార్య క్రమాలను మరిన్ని నిర్వహిస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నలుమూలల నుంచి కూటమి నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నా సేవలను కొనియాడారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 28-08-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942516588 | కోడూరి పి కుమార్ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్



इंडियन बैंक Indian Bank ⚠ इलाहाबाद ALLAHABAD
**ఇండియన్ బ్యాంక్, భాస్కరరావుపేట బ్రాంచి**
మూలలంక, భాస్కరరావుపేట, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా-521344.

**అనుబంధం-IV {రూల్-8(1)} స్వాధీనతా ప్రకటన**
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఇండియన్ బ్యాంక్,** యొక్క అధీకృత అధికారి **ఋణగ్రహీతలు: 1) శ్రీ దుగ్గిరాల రంగరావు (ఋణగ్రహీత), తండ్రి: వీరబాబు,** 4-139, నాగన్నచెరువు, ఆర్సియమ్ చర్చి దగ్గర, భాస్కరరావుపేట గ్రామము, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా-521344. **2) శ్రీమతి గునుపూడి గంగ (తనఖాదారు & హామీదారు), భర్త: మల్లిఖార్జునరావు,** డి.నెం. 2-154, లోకుమూడి గరువు గ్రామము, మండవల్లి మండలం, కృష్ణా జిల్లా-521333 వారిని **భాస్కరరావుపేట బ్రాంచికి** డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం బకాయి 25.04.2025 తేదీనాటికి **రూ.19,25,511/- (అక్షరాల పంతొమ్మిది లక్షల ఇరవై ఐదు వేల ఐదు వందల పదకొండు రూపాయలు మాత్రమే)** మరియు ది.26.04.2025 తేదీనుండి భవిష్యవడ్డీ మరియు ఈ రోజువరకు తిరిగి చెల్లింపులు మరియు ఖర్చులతో సహా నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ **ది.25.04.2025 న డిమాండ్ నోటీసు జారీ చేసినారు.**

ఋణగ్రహీతలు / కో-అప్లికెంట్ / హామీదారులు నోటీసులో పేర్కొన్న బకాయిసొమ్ము తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీతలు / హామీదారులకి మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు చట్టము నందలి సెక్షన్ 13(4) ననుసరించి రూల్ 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన **ఆస్తిని 13 ఆగస్ట్ 2025న స్వాధీనం చేసుకున్నారు.**

సాధారణ ప్రజానీకాన్ని, ముఖ్యముగా ఋణగ్రహీతలను / కో-అప్లికెంట్ / హామీదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టిలావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలైనను బకాయి **రూ.20,28,832/- (అక్షరాల ఇరవై లక్షల ఇరవై ఎనిమిది వేల ఎనిమిది వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే)** + 14.08.2025 **తేదీనుండి తదుపరి వడ్డీ మరియు ఖర్చులు** మొ॥నవి **ఇండియన్ బ్యాంక్, భాస్కరరావుపేట** బ్రాంచి వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

**షెడ్యూలు:** సెక్యూరిటీ ఇంటరెస్ట్ క్రింద తనఖా ఉంచబడిన సదరు ఆస్తుల వివరాలు ఈ క్రింద వివరించబడినవి:

**స్థిరాస్తుల యొక్క వివరములు**

**సర్వే నెం.** కృష్ణా జిల్లా, మండవల్లి మండలం, లోకుమూడి గ్రామము, ఆర్.యస్.నెం.97/3 లోని ఇల్లు. **స్థలము యొక్క విస్తీర్ణము:** కృష్ణా జిల్లా, మండవల్లి మండలం, లోకుమూడి గ్రామము నందు 121 చ॥గ॥ విస్తీర్ణము. **స్వభావము డ్రై/వెట్:** ఇల్లు. **సరిహద్దులు: తూర్పు:** మస్తా వెంకటేశ్వరరావు యొక్క స్థలము; **దక్షిణం:** గునుపూడి మల్లిఖార్జునరావు యొక్క స్థలము; **పడమర:** మోర్పుల మోహనరావు యొక్క స్థలము; **ఉత్తరం:** రోడ్డు.

తేది:13.08.2025, ప్రదేశం: భాస్కరరావుపేట సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, భాస్కరరావుపేట



**ICICI Bank** శాఖా కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 40-1-127, 128 మరియు 129 ఆర్ఐబిజి, 4వ అంతస్తు, మురళీ చాంబర్స్,ఎంజి రోడ్డు, విజయవాడ, 520010.

బహిరంగ ప్రకటన - హామీగల ఆస్తి యొక్క అమ్మకం కొరకు టెండరు కం ఇ-వేలం

**(రూల్ 8 (6) నకు నిబంధన చూడండి)**
**స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నకు నిబంధనతో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్సుమెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత (లు) మరియు గ్యారంటారు (లు)కు తెలియజేయునది ఏమనగా హామీగల రుణదాతకు తనఖా ఉంచిన / ఛార్జి చేయబడిన దిగువ పేర్కొనబడిన స్థిరాస్తి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకోబడినందున, దిగువ ఇచ్చిన సంక్షిప్త వివరాల ప్రకారం "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" "ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "అక్కడ ఏది ఉంటే అలాగే" పద్ధతిన విక్రయించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత (లు)/ సహ రుణగ్రహీతలు / గ్యారంటార్ల పేరు / రుణ ఖాతా నెం. | ఏవేని తెలిసిన రుణభారాలతో హామీగల ఆస్తి(లు) యొక్క వివరాలు | చెల్లించవలసిన మొత్తం | రిజర్వు ధర / బయానా సొమ్ము ధరావతు | ఆస్తి పరిశీలన తేదీ మరియు సమయం | ఇ-వేలం తేదీ & సమయం |
|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) |
| 1. | మెసర్స్ శ్రీ కనకదుర్గ ఆక్వా ఏజెన్సీస్ ప్రాతినిధ్యం వహించిన యజమాని సిహెచ్ ఎం.కె.రాజు (రుణగ్రహీత), సి.హెచ్.ఎం.కె.రాజు జి.మాధవి (గ్యారంటారు) ఖాతా నెం. 070505006253 | డోర్ నెం.2-117 కలిగిన నివాస ఇల్లు, ఆర్ఎస్ నెం.64-3సి, విస్తీర్ణం 1210చ.గ.లు, ఉల్లంపరు నుండి వడ్లమంగళం రోడ్డు, ఉల్లంపురం గ్రామం, వడ్లవానిపాలెం గ్రామ పంచాయతీ, పాలకొల్లు మండలం, పశ్చిమగోదావరి జిల్లా వద్ద గల ఆస్తి పూర్తిగా. సరిహద్దులు : తూర్పు : యు.సుబ్బరాజు నకు చెందిన భూమి, పడమర : కాసా నర్సింహమూర్తినకు చెందిన భూమి, ఉత్తరం : అమ్మకందారునికి చెందిన భూమి, పడమర : జిల్లా ప్రజా పరిషత్ రోడ్డు. | రూ. 53,31, 049.24/- (జూన్ 02, 2025 నాటికి) | రూ. 70,00, 000/- / రూ. 7,00, 000/- | ఆగస్టు 25, 2025న ఉ॥11.00 గం.ల నుండి మ॥12.00 గం.ల వరకు | సెప్టెంబరు 04, 2025న ఉ॥10.30 గం.ల నుండి ఉ॥11.30 గం.ల వరకు |

మా వేలం ఏజన్సీ మెసర్స్ నెక్స్‌జెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ URL Link https://disposalhub.com పై ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. సెప్టెంబరు 03, 2025న సా॥ 05.00 గం.ల లోపు మొత్తం బాకీలతో పాటు తదుపరి వడ్డీని చెల్లించుటకు తనఖాదారులు/నోటీసుదారుకు చివరి అవకాశం ఇవ్వబడుచున్నది. విఫలమైన ఎడల పై షెడ్యూలు ప్రకారం హామీగల ఆస్తి విక్రయించబడును. ఆసక్తిగల బిడ్డరు (లు) ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 40-1-127, 128 మరియు 129 ఆర్ఐబిజి, 4వ అంతస్తు, మురళీ చాంబర్స్, ఎం.జి. రోడ్డు, విజయవాడ-520010 వద్ద బయానా సొమ్ము ధరావతు (ఇఎండి), డిమాండ్ డ్రాఫ్ట్ (డి.డి.) (కాలం ఇ చూడండి) వద్ద సెప్టెంబరు 03, 2025న సా॥ 5.00 గం॥ల లోపు సమర్పించవలెను మరియు దీని తరువాత ఇఎండి చెల్లింపు యొక్క రుజువు నిమిత్తం బ్యాంక్ స్వీకరణ డి.డి యొక్క స్కాన్ ఇమేజ్‌తో పాటు సెప్టెంబరు 03, 2025న సా॥5.00గం॥ల లోపు పైన పేర్కొనబడిన వెబ్‌సైట్ ద్వారా మాత్రమే వారి ఆఫర్లను సమర్పించవలసి ఉంటుంది. ఒక వేళ భావి బిడ్డర్(లు) వెబ్‌సైట్ ద్వారా వారి ఆఫర్లను సమర్పించడంలో విఫలమైతే టెండరు డాక్యుమెంట్ల యొక్క సంతకం చేసిన కాపీని సెప్టెంబరు 03, 2025న సా॥5.00గం॥ల లోపు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 40-1-127, 128 మరియు 129 ఆర్ఐబిజి, 4వ అంతస్తు, మురళీ చాంబర్స్, ఎం.జి. రోడ్డు, విజయవాడ-520010 వద్ద సమర్పించవలెను. బయానా సొమ్ము ధరావతు డి.డి/పిఓను విజయవాడ వద్ద చెల్లించబడేలా "ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్" వారి పేర జాతీయం చేయబడిన/షెడ్యూల్ బ్యాంక్ నుండి తీయాలి.
తనిఖీ, ఇ-వేలం యొక్క నియమనిబంధనలు లేదా టెండర్లు సమర్పించుటకు సంబంధించి ఏవేని తదుపరి వివరణల కొరకు దయచేసి 8008999536/9326713629 పై ఐసిఐసిఐ బ్యాంక్ ఉద్యోగిని సంప్రదించగలరు.
మార్కెటింగ్ ఏజెన్సీలు 1) వాల్యూ ట్రస్ట్ కేపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ 2) కార్‌దేఖో వారిని కూడా ఈ ఆస్తి అమ్మకం నిర్వహించుటకు ఏర్పాటు చేయడం జరిగిందని దయచేసి గమనించగలరు.
ఎలాంటి కారణం చూపకుండా ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించుటకు అధీకృత అధికారికి హక్కు కలదు.
అమ్మకం యొక్క పూర్తి నియమ నిబంధనల కొరకు దయచేసి www.icicibank.com/n4p4s వద్ద దర్శించండి.

తేది : ఆగస్టు 19, 2025
ప్రదేశం : పశ్చిమగోదావరి & విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్



बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
**బ్యాంక్ ఆఫ్ బరోడా**
ఏలూరు బ్రాంచ్, ఎన్.ఆర్.పేట, ఏలూరు - 534002, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

**బంగారు నగలు వేలము ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు తమ బంగారు ఆభరణములు తనఖా పై బ్యాంకు బ్రాంచ్ ద్వారా తీసుకొనిన అప్పును తిరిగి చెల్లించమని రిజిస్టర్డు డిమాండ్ నోటీసు తెలియపరచిన దర్మిలా, సదరు అప్పును తీర్చనందున సదరు ఆభరణములు/ వస్తువులు అవి "ఉన్నవి ఉన్నట్లుగా" ప్రాతిపదికన, బ్యాంకు నిబంధనల ప్రకారం **తేది:28-08-2025న బ్యాంక్ ఆఫ్ బరోడా, ఏలూరు బ్రాంచ్ ఆవరణలో మ॥3-00 గం॥లకు** బహిరంగ వేలము వేయబడును. ఈ ప్రకటన ఖర్చు ఖాతాదారుడు భరించవలెను. వేలంలో పాల్గొనదలచిన వారు (RBI నిబంధనలు) బ్యాంకు నిబంధనల ప్రకారం (KYC) ఆధార్/ఓటర్, పాన్ కార్డులతో పాటు **తేది: 28-08-2025, మ॥3.00 గం॥లకు** వేలం జరుగు సమయమునకు ఒక గంట ముందుగా పేరు నమోదు చేసుకొనవలెను. ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుటకు గాని, వేలం వాయిదా వేయుటకు గాని, పూర్తిగా రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి సంపూర్ణ అధికారం కలదు. హెచ్చు పాటదారుడు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. ఇందలి ఖాతాదారునికి మా బ్యాంకులో మిగతా అప్పులు ఏవైనా ఉన్నచో దిగువ తెలిపిన బకాయి పోగా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. వేలం యొక్క మరిన్ని వివరముల కొరకు బ్యాంక్ ఆఫ్ బరోడా, ఏలూరు బ్రాంచ్ వారి మొబైల్ నెం.8639428262 నందు సంప్రదించగలరు.

| ఖాతాదారుల పేర్లు | ఖాతా నెంబరు | ఎన్‌పిఏ/ఓవర్ డ్యూ తేది | బకాయి మొత్తం (రూ.లలో) | బంగారం బరువు (గ్రా.లలో) |
|---|---|---|---|---|
| అన్నెం శ్రీనివాసరావు, కేరాఫ్ : వెంకన్న, 3/119, 2వ రోడ్డు, అంబికా నగర్, గాంధీనగరం, సత్రంపాడు, ఏలూరు రూరల్, సౌభాగ్య లక్ష్మి గుడి దగ్గర, ఏలూరు. | 09700600024288 | 10-04-2025 | 58,084/- + వర్తించని వడ్డీ | 11.5 |

తేది : 18-08-2025 సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా